ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 19-06-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించే ప్రక్రియ చేపట్టేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని త్రిసభ్య సంఘం తెలిపింది.

2. సైప్రస్ , కెనడా, క్రొయేషియా దేశాల పర్యటనను విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీ చేరుకున్నారు.

3. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్టును ఆపే విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

4. ఇజ్రాయిల్- ఇరాన్ యుద్ధం ఏడో రోజు కొనసాగింది. ఇజ్రాయిల్ మధ్య , దక్షిణ ప్రాంతాల్లో దాడుల కారణంగా భారీగా నష్టం సంభవించింది.

**JUSTICE VERMA**

ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ను అభిశంసన ప్రక్రియ చేపట్టేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని ఆరోపణలపై విచారణ జరిపిన త్రిసభ్య కమిటీ తెలిపింది. జస్టిస్ వర్మ నివాసంలో నగదు కనుగొన్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ జరిపిన సంఘంలో పంజాబ్- హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు , హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీఎస్ సంధావాలియా , కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి అను శివరామన్ ఉన్నారు. తనను దూషిగా నిలిపేందుకు ఈ ఆరోపణలు చేశారని మాజీ

న్యాయమూర్తి అనటం సరికాదని త్రిసభ్య సంఘం తెలిపింది. కొత్త ఢిల్లీలోని జస్టిస్ వర్మ నివాసంలో సామాన్లు భద్రపరిచే గదిలో నగదు గుర్తించడం జరిగిందని , ఇంటి లోని ఇద్దరు పనివారు సగం కాలిన నోట్లను తొలగించారని నివేదికలో పేర్కొన్నారు. స్టోర్ రూమ్ నుంచి స్వాధీనం చేసుకున్న నగదుకు జస్టిస్ వర్మ లెక్కలు కూడా చెప్పలేకపోయారని నివేదిక తేల్చింది.

NSD

**DAY PM CROATIA VISIT**

సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భారత- ఐరోపా సమాజ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత క్రొయేషియా చర్చలు జరిపాయి. భారత ,ఐరోపా సమాజానికి పరస్పర ప్రయోజనాలు కలిగించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై త్వరగానే ముగింపు పలికే విషయంలో పూర్తి మద్దతు ఇస్తానని క్రొయేషియా పునరుద్ఘాటించింది. మూడు దేశాల పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రొయేషియా ప్రధానమంత్రి ఆండ్రెజ్ ప్లెంకో వీక్ తో జాంగ్రెబ్ లోని బాన్స్కి డోరీ లో విస్తృత చర్చలు జరిపారు.

S/B … MODI

కాగా, సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల పర్యటనను విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు కొత్త ఢిల్లీ చేరుకున్నారు.

NSD

**JALSHAKTHI MEET:**

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకమని, ప్రాజెక్టును ఆపే విషయంలో కేంద్ర ప్రభుత్వం, జలశక్తి శాఖ జోక్యం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలసి ఆయన ఈరోజు జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ను

కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రీ ఫీజబులిటి నివేదికను తిరస్కరించాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ - 2014 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టా నికి విరుద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. కేంద్రం సానుకూలంగా స్పందించకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు.

**PN**
**DHARMENDRA PRADHAN**

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించే సంకల్పాన్ని నెరవేర్చడంలో యువత ముఖ్య పాత్ర నిర్వహించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ అన్నారు. అజ్మీర్ సమీపం లోని రాజస్థాన్ కేంద్రీయ విశ్వ విద్యాలయం 9వ స్నాతకోత్సవంలో ఆయన ఈరోజు ప్రసంగిస్తూ... రానున్న రెండు దశాబ్దాల కాలంలో శక్తివంతమైన దేశంగా చేయటం పౌరులందరి సంఘటిత లక్ష్యం కావాలని అన్నారు. యువతరం దీక్ష, కఠిన శ్రమ ఈ సంకల్పాన్ని నెరవేరుస్తుందని కూడా ప్రధాన్ తలిపారు.

**సౌండ్ బైట్ ... ధర్మేంద్ర ప్రధాన్**

NSD
## BREAK

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**PM-DIVYA DESHMUKH**

లండన్ లో జరిగిన వరల్డ్ టీం బ్లిట్జ్ ఛాంపియన్స్ సెమీఫైనల్స్ లో ప్రపంచ నెంబర్ వన్ హూ ఇఫాన్ పై విజయం సాధించిన చదరంగం బాల మేధావి దివ్య దేశముఖ్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. ఈ విజయం దివ్య దీక్షను , పట్టుదలను సూచిస్తుందని

సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. చదరంగ క్రీడలో వర్ధమాన క్రీడాకారులకు దివ్య విజయం స్ఫూర్తిని కలిగిస్తుందని కూడా ప్రధానమంత్రి మోడీ వివరించారు.

NSD

**NADDA -SICKLE CELL**

సికిల్ సెల్ వ్యాధితో అనేక ఆరోగ్య పరమైన సవాళ్లను ఎదుర్కోవడం పై అవగాహన కల్పించేందుకు ఇది ముఖ్యమైన సందర్భమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఈరోజు ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినాన్ని పురస్కరించుకొని ఆయన సామాజిక మాధ్యమంలో ఈ మేరకు తెలిపారు. ఈ వ్యాధికి సంబంధించిన వారికి అవగాహన కల్పించేందుకు, ముందస్తు వ్యాధి నిర్ధారణ , దీనిపై జరుగుతున్న పరిశోధనకు సహకారం అందించడం వంటి చర్యలకు ఈ కార్యక్రమం దోహదపడాలని తెలిపారు.

NSD

**IRAN-ISRAEL WAR**

ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధం ఏడో రోజు కొనసాగింది. ఇజ్రాయిల్ మధ్య , దక్షిణ ప్రాంతాల్లోని పలు స్థావరాలపై దాడులతో భారీగా నష్టం సంభవించింది. మరోవైపు ఇజ్రాయిల్ దళాలు కూడా ఇరాన్ లోని అరక్ భారజల అణువిద్యుత్ కేంద్రంపై దాడి చేసినట్టు తెలుస్తోంది. దక్షిణ ఇజ్రాయిల్ లోని ఒక ఆసుపత్రిపైనా , టెల్ అవివ్ సమీపంలోని రెండు పట్టణాలపైనా ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. ఆసుపత్రి వద్ద పలు భవనాలు ధ్వం సమైనట్టు సరోక ఆసుపత్రి డైరెక్టర్ జనరల్ ష్లోమీ కోడేష్ తెలిపారు. ఇలా ఉండగా తమ దాడుల లక్ష్యం దక్షిణ ఇరాక్ లోని ఆసుపత్రి మాత్రమే కాదని , అక్కడి సైనిక కేంద్రం గూఢచార విభాగం అని ఇరాన్ తెలిపింది. తాజా దాడుల వల్ల స్టాక్ఎక్స్ఛేంజ్ భవనం కూడా ధ్వంసం అయిందని వార్తా సంస్థ తెలిపింది. ఈ దాడుల్లో 137 మంది గాయపడినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాన్ లో రాత్రివేళ జరిపిన వైమానిక దాడుల వల్ల అరక్ లోని భారజల అణు విద్యుత్ కేంద్రం ధ్వంసమైందని ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది.

NSD

## SIKKIM-KAILASH MANSAROVAR YATRA

రేపు ప్రారంభం అయ్యే కైలాస మానస సరోవర యాత్ర ప్రశాంతంగా సాగేందుకు సిక్కింలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాతోలా పాస్ నుంచి రేపు ఉదయం ప్రారంభమయ్యే ఈ యాత్రను గవర్నర్ ఓం ప్రకాష్ మా థూర్ జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ యాత్ర మొదటి విడతలో 36 మంది యాత్రికులతో పాటు విదేశాంగ శాఖకు సంబంధించిన ఇద్దరు అధికారులు తమ ప్రయాణాన్ని రేపు మొదలుపెడతారు. ఈ యాత్రలో పది యాత్రీకుల బృందాలు పాల్గొంటాయి. ఐదేళ్ల విరామం తర్వాత ఈ యాత్ర జరగనుంది.

NSD

**IMD WEATHER:**

దేశ రాజధాని ఢిల్లీలో రేపటి వరకు ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది . బీహార్ , రాజస్థాన్ , ఉత్తరాఖండ్ , ఉత్తర ప్రదేశ్ , కోస్తాంధ్ర, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు , మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త జనమణి ఆకాశవాణి విలేకరితో మాట్లాడుతూ... రేపటి వరకు జార్ఖండ్ లో అతిభారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండటంతో రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు తెలియజేశారు.

**S/B ... JENAMANI, IMD**

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వినవచ్చు.

## JUSTICE VERMA

The three-member panel formed to investigate the allegations of cash

discovery at the residence of Justice Yashwant Varma, has concluded that there was sufficient substance to initiate proceedings for the removal of the former Delhi High Court judge. The committee comprising Chief Justice of the Punjab and Haryana High Court Sheel Nagu, Chief Justice of the Himachal Pradesh High Court GS Sandhawalia and Karnataka High Court judge Anu Sivaraman has rebuffed his claims that the episode was a set up to frame him. As per the report, cash was found at the storeroom of Justice Varma's residence in New Delhi and two of his domestic staff were instrumental in removing the burnt cash from the store room. Having concluded that cash was recovered from the store room, the committee noted that Justice Varma was unable to account for the same.

**<><><><>MANISH/NET/1409HRS**

**DIWAKER::DIVYA DP-I 19.06.2025**

**REV. DAY PM CROATIA VISIT**

India and Croatia have held discussion on the long-pending India-EU Free Trade Agreement. Croatia has reiterated its strong support for the early conclusion of the FTA, emphasising the mutual benefits it will bring to both India and the European Union. Prime Minister Modi, who is on his way to New Delhi after his successful visits to Croatia, Canada and Cyprus, held wide-ranging delegation-level talks with Croatian Prime Minister Andrej Plenković at Banski Dvori in Zagreb. The leaders in the discussions also look forward to an early conclusion of the India-EU FTA, which will give a boost to the bilateral trade and supply chain resilience.

Both leaders also agreed that the agreement would unlock new avenues for trade, investment, and technology collaboration. India appreciated Croatia's consistent backing within the EU framework.

They also underscored their shared commitment to global peace, democratic values and expanding cooperation as the two countries signed four MoUs in the fields of agriculture, cultural exchange, science & technology and the setting up of an ICCR Chair of Hindi in Zagreb. The two nations also decided to formulate a long-term Defence Cooperation Plan to include joint training, military exchanges and industry-level partnerships. The leaders agreed to deepen bilateral trade and build resilient, dependable supply chains. New areas of enhanced cooperation identified include Pharmaceuticals, Agriculture, Information Technology,

Clean and Digital Technologies, Renewable Energy, and Semiconductors. Mr. Modi also highlighted growing cooperation in shipbuilding, cybersecurity, and defence.

**(S/B- PM)**

During the meeting, Prime Minister Modi strongly advocated peaceful resolution of conflicts, stating that whether in Europe or Asia, solutions cannot be found on the battlefield. He said dialogue and diplomacy are the only viable paths forward. Condemning terrorism as the enemy of humanity, Mr Modi thanked the Croatian leadership and people for standing in solidarity with India following the recent Pahalgam terrorist attack.

**DHARMENDRA PRADHAN**

The Union Minister for Education Dharmendra Pradhan has said that the youth have to play an important role in fulfilling the resolution to make the country developed by 2047. Mr. Pradhan was addressing the Ninth convocation of Rajasthan Central University near Ajmer today. He said that making India a powerful country in the coming two decades is a collective commitment of the citizens of the country and this resolution will be fulfilled. The hard work, determination and passion of the young generation will fulfill this commitment. Mr. Pradhan said that the situation of the world is changing and India is emerging as a big power.

**SB - DHARMENDRA PRADHAN**

**NADDA-SICKLE CELL**

On World Sickle Cell Awareness Day today, Union Health Minister J P Nadda said that this is an important occasion to raise awareness about the challenges faced by those living with sickle cell disease. In a social media post, Mr. Nadda said that this day offers a platform to educate communities, promote early diagnosis, and support ongoing research. The Minister added that it also reminds citizens of the need to provide a compassionate, comprehensive and safe environment for patients battling this condition. He urged everyone to increase understanding, break stigma and offer care to those affected.

**PM-ARRIVAL**

Prime Minister Narendra Modi today arrived in New Delhi after concluding his successful visits to Cyprus, Canada, and Croatia.

**PM - DIVYA DESHMUKH**

Prime Minister Narendra Modi today congratulated Chess prodigy

Divya Deshmukh on her victory against the World No. 1, Hou Yifan in the semifinal at the World Team Blitz Championships, London. In a social media post, the Prime Ministter said that Divya's success highlights her grit and determination. Mr. Modi added that Divya's victory will also inspire many upcoming chess players. He also shared his best wishes for Divya's future endeavours.

## EVE. IRAN-ISRAEL WAR

The confrontation between Israel and Iran has entered its seventh day, as Iranian missiles caused serious damage at several sites in central and southern Israel, while Israeli forces are reported to have attacked Iran's Arak heavy water nuclear reactor. A hospital in southern Israel and two towns near Tel Aviv were struck after a barrage of Iranian missiles. Soroka Hospital's Director General, Shlomi Kodesh, said there is widespread damage to buildings at the hospital. Meanwhile, Iran has stated that the main target of the missile strike that hit a hospital in southern Israel was a nearby military and intelligence base, not the medical facility itself. According to media reports, the Tel Aviv Stock Exchange building is also among those damaged in the latest Iranian barrage. According to media reports, 137 people have been injured in the strikes. On the other hand, the Israeli military has announced it struck the heavy water nuclear reactor at Arak in Iran, during overnight air raids. The operation also targeted a site near Natanz. Amid Israeli airstrikes, Iran also faces a nationwide internet blackout and has remained largely offline for more than 12 hours. The disruption follows escalating hostilities, including Israeli airstrikes on military targets in Tehran. The US embassy in Israel has directed its staff to shelter in place due to ongoing hostilities. The embassy added that the Department of State is working to ensure the departure of US citizens from Israel.

## SIKKIM-KAILASH MANSAROVAR YATRA

In Sikkim, all preparations have been made for the smooth conduct of the Kailash Mansarovar yatra beginning tomorrow. Governor Om Prakash Mathur will flag off the yatra tomorrow morning at Nathula pass. The first batch that consists of 36 pilgrims along with two Ministry of External Affairs officials will start their journey tomorrow. Our

Correspondent reports that each batch will take 10 to 11 days to complete the yatra. There will be a total of 10 batches that will undertake Kailash Mansarovar Yatra this year from Nathula in Sikkim. The yatra has resumed after a gap of five years. Various state and central government agencies are working together to ensure the smooth and hassle-free visit of all the pilgrims. Our correspondent reports that a special helicopter sortie was deployed today to facilitate this immediate evacuation, ensuring timely assistance to those stranded in the area. Earlier on Friday, all the stranded tourists were airlifted from Chaten.

**DAY. IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast light rainfall and thunderstorms in the national capital till tomorrow. According to IMD, thunderstorm accompanied with lightning and gusty winds is very likely at isolated places over Bihar, Rajasthan, Uttar Pradesh, Uttarakhand, Coastal Andhra Pradesh and Andaman and Nicobar Island. IMD also predicted extremely heavy rainfall over Jharkhand, Odisha and West Bengal today. Talking to Akashvani News, IMD senior scientist RK Jenamani has said that red colour warning has been issued for Jharkhand, as extremely heavy rainfall is expected to continue until tomorrow.

**[S/B - RK JENAMANI (IN GNR MAIL)]**